ఆంధ్రభూమి
ఆదివారం 9-11-1975

మట్టిసీడ

అమావాస్య చీకటి.

అర్ధరాత్రి దాటిపోయింది.

ఇటు కీచురాళ్ల మోత. అటు అంత దూరంలోఉన్న స్మశానంలో శవం దహనమవుతున్న చితి చుట్టూ తిరుగుతూ ఈళ లేస్తున్న నక్కల అరుపులు.

మట్టిబెట్టు ఒడిలో హాయిగా నిద్రపోతుంది ఓ పాతిక కుటుంబాలున్న యానకలోకం. ఒక్క రావుడు తాత తప్ప.

రావుడు తాత రాత్రుల్లో ఎప్పుడు నిద్రపోతాడో, ఎప్పుడు మేల్కొంటాడో ఎవరికీ తెలియదు. అరవై ఏళ్ళు నిండిన శరీరంతో కనబడీ కనబడని కళ్లతో నాలుగిండ్లు తిరిగి యాచించుకో లేక కూతురు సిస్టెమ్మ తెచ్చిన దాంట్లోనే నాలుగు మెతుకులు కొరికి చెట్టు మొదట్లో కూర్చుంటాడు. రాత్రంతా ఒంటరిగా కూర్చుని చుట్ట కాలుస్తూ ఏదేదో ఆలోచిస్తుంటాడు.

సిస్టెమ్మకు చిన్నతనంలోనే అప్పిగాడితో పెళ్ళిచేశాడు రావుడు తాత. అప్పిగాడు అప్పట్లో ఎంతోబుద్ధిమంతుడుగా ఉండేవాడు. రోజూ రిక్షా తొక్కి సంపాదించిన డబ్బు నంతా కల్లూ, సారాయిలకు తగలెయ్యకుండా ఖద్దీగా తెచ్చి వాడి తల్లి చేతిలో పెట్టేవాడు. అప్పుడే రావుడు తాతకు వాడిపై మనసు పడింది. తనకూతుర్ని వాడికిచ్చి పెళ్ళి చేయాలనుకున్నాడు. చేశాడు.

కొంత కాలం గిర్రున తిరిగిపోయింది సిస్టెమ్మ పెద్దదైంది అప్పిగాడు పెద్దవాడయ్యాడు. నిక్కర్లు తొడిగేది మాని రంగు రంగుల లుంగీలు—ప్యాంట్లు వేస్తున్నాడు. తనకు ఉన్నమందికి భిన్నంగా నలుగురు రిక్షావాళ్ళు స్నేహితులయ్యారు. అందరూ రిక్షా తొక్కేది చచ్చిపడ్డప్పుడు పని అనుకొని ఉన్నరిక్షాల్ని అద్దెకుతన్నారు కొంత నాగరికత పిడ్డుకున్నారు. చిన్నపాటి బార్లా రుచి చూశాడు. ఉన్నడబ్బంతా తగిలేశాడు. ఆతరువాత వారికేం చేయాలో తోచలేదు. అందులో ఒకరు చాలా పెద్దప్రాను వేశాడు. దారి దొరికింది సినిమా టాకీసు వద్ద దేవుడి గుడులవద్ద నలుగురు జేబులు కొడుతున్నాడు. డబ్బు సంపాదిస్తున్నాడు. ఖర్చు పెడుతున్నాడు—పోలీసులకు పట్టుపడుతున్నాడు. జైళ్లకోళ్ళు వెళ్తున్నాడు. విడుదలవుతున్నాడు అ జీవితం ఎంతోహాయిగా తేయగా ఉంది వారికి. దానికంతా అసలు లీడరు అప్పిగాడయి కూర్చున్నాడు.

"నీ...ఆ పాయలకే పోవ్దు మ్రత్రీచెట్టు నీడలోకే వెళ్ళగూడదనుకున్నాడు అప్పిగాడు. ఆపాయ తలచుకుంటే—అక్కడి మనుషుల్ని ఊహించుకుంటే ఎంతో అసహ్యంగాఉంది. ఎంత వెళ్ళగూడదనుకున్నా వాడి మనసు సిస్టెమ్మకోసం పరితపిస్తూంటుంది. ఏదోఒక రాత్రి ఆపాయలకెళ్లి ఏళ్లిలా గుడిసెలోకి దూరిపోతాడు. సిస్టెమ్మ వాడ్ని చూడగానే నోటికొచ్చినట్లు తిడుతుంది. ఏడుస్తుంది. బదా అవస్థీ పట్టించుకోక 'సిట్టీ... నాబంగారం...అంటూ ఆమెను అక్కున చేర్చుకోలేకపోతాడు. దాంతో సిస్టెమ్మ పెరిగిపోయి అరవడానికి ప్రయత్నం చేస్తుంది ఆమె అరవక ముందే చేతితో నోటిని నొక్కేస్తాడు. ఓ అరగంట తనలో లీనం చేసుకుంటాడు. తర్వాత ఇక పోతానంటూ ఓ ఇరవై రూపాయలు సిస్టెమ్మ చేతికిచ్చి. గబగబా గుడిసె బయటికొచ్చి చీకటిలోకలిసిపోతాడు.

అప్పిగాడి మార్పు—పరిస్థితి రావుడు తాతకు గుండెలో గునపమేసింది. వాడి నెట్లా దారిలోకి తీసుకురావాలో అతనికి అర్థం కావడంలేదు. ఎప్పుడో ఒక్కసారి అతని కళ్ళకు కనబడతాడు. అప్పిగాడు అలా కనబడినప్పుడు "అప్పీ...ఆ నస్సి దోల్ల సినేతం ఒగ్గేసి నక్కంగా ఎప్పుడొలె ఆరికి తొక్కరా..."అంటూ మంచి మాటలోనే మందలిస్తాడు రావుడు తాత. దానికి సమాధానంగా అప్పిగాడు నస్సి "ఏంటి మావా...పొగ్గుమానంతఃపిరంతా బిగిపట్టి—నెమ్మదోడ్డి ఆ యెవపిరిద్దా తొక్కితే ఏమొస్తుంది...తప్పుడు సూపు ఏకట్టం లేకుండా నేడబ్బు సంపాదిత్తున్నాను...ఆఁ...పోలీసోల్లకు దొరికితే ఓనాల్రోజులు జేల్లోపెట్టేతారు అంతే"

కూతురు రాంరెడ్డి

అంటూ ఎంతో సుతారంగా అంటుంటాడు.

ఆ మాటల్లో తాత మనసు ఉడికిపోతుంది. ఎంత నిగ్రహించుకున్నా అతనిగుండెల్లో రగిలే కోపం ఆగక పోయేసరికి "యెవప...అట్టా ఒకరి సొమ్ము కాజేసి బతికే బతుకు కంటే కుక్క బతుకునయం కదూ...ఛీ...నా కూతురు గొంతు కోయ దానికి దొరికావు...ఒకప్పుడు నిన్నొంయిమా పెద్దుకున్నాడు. ఇప్పుడు నీ చాటుగా తుచ్చుకున్న ఊసూ తిట్టిపోసుకుంటున్నాడు ఇంత ఇజ్జతు లేనోడివి ఇంత ఇపంపుచ్చుకొని చచ్చుపోరా"... అంటూ అప్పిగాడి పైకి ఉరికేవాడు తాత. దాంతో వాడి మనసు కుతకుత ఉడికేది. అగ్గిపుడ్డ గుగ్గిలం అలినట్లు విజృంభిస్తూ, బొర్రులోని కత్తితీసి "ఏయ్, మావో మితిమీరుతున్నావు. జాగర్త ఇంకోసారట్లమాట్లాడినావంటే పొడిసేతా..."అంటూ బెదిరించి తిరిగి కత్తిని యథాస్థానంలో పెట్టుకునేవాడు. రావుడుతాత మరేం మాట్లాడకుండా కళ్లొత్తుకుంటూ తన దారిన తాను పోయేవాడు...

ఇతిలో కాలిపోతున్న శవం తలకాయ పగిలిపోవడం వల్ల ఓ మాదిరిగా శబ్దం వినిపించింది. రావుడు తాతకు. ఆలోచిస్తూ కూర్చుంటున్న వాడల్లా అటు తిరిగి చూశాడు. కనీ కనబడని కళ్ళకు చితి మంటలు మసగ్గా కనిపిస్తున్నాయి. పాపం ఎవరో కాలం సాలించాలనుకున్నారు. చెవిలో సగం కాలి ఉన్న చుట్టను తీసి ముట్టించుకున్నాడు.

ఇంతలో కొంచెం దూరంలో "తాగు తాను నా...సిట్టి బంగారాన్ని తాగుతాను" అంటూ పల్లవీ ప్రతీ లేకుండా ఒక పాట వినిపించింది. రావుడు తాత పరీక్షగా అటు కేసి చూశాడు. మసకమసగ్గా ఒకఆకారం తూలుతూ చెట్టునీడలోకి వస్తోంది. వాడు అప్పిగాడని తెలుసు తాతకు. వాడికెదురుగా నిలబడి గట్టిగా బుర్రచెప్పాలనుకున్నాడు. మెల్లగా లేచాడు. అప్పిగాడు మొగాడాయె...ఏదో మారిపోతాడని నాల్గు తిరిగేకత్తిరో పొడిశేత్తానంటాడు..."అంది

కూతురు అమాయకత్వానికి రావుడు తాత కళ్ళలో అప్రయత్నంగా నీరూరింది. ఆనె అప్పిమాటల్లో అప్పిగాడిపై కూతురు కున్న ప్రేమ ద్యోతకమైంది "తాత కు "దేవుడా!అప్పిగాడు మంచోడైతే నా సిట్టి ఎంత సుఖపడిపోయేది"అనుకున్నాడు.

ఇంతలో ఒక జీపువచ్చి గుడిసెముందు ఆగింది. ఇద్దరు పోలీసులు గబగబా జీపులోంచి దిగి గుడిసెలోకెళ్ళి అప్పిగాడిని చెరోచెయ్యి పట్టుకొని బయటికి లాక్కొచ్చారు.

ఆ సన్నివేశం చూచిన రావుడుతాత సిస్టెమ్మల ప్రాణాలు పైపైనే తేలిపోయి నట్టయ్యాయి. తాత పోలీసులకు అడ్డుగా వెళ్ళాడు. పోలీసులకు అతన్ని తప్పించి జీపులో ఎక్కించడం బ్రహ్మాండమేఅంది. జీపు కదిలి వేగంగా వెళ్లబోతానికేసి చూసుకుపోయింది.

రావుడు తాత నాలుగడుగులు జీపువెంటే పోయిన దిక్కుచేసి ఇక శక్తిలేక అక్కడే అలానే శిలాప్రతిమలా కళ్ళప్పగించి నిలబడిపోయాడు.

సిస్టెమ్మ రోదిస్తూ పడుగెత్తుకొచ్చి తండ్రిని కౌగిలించుకోంది. రావుడు తాత కూతురు తల నిమురుతూ ఊరుకుంటే

(మిగతా 4వ పేజీలో)

ప్రగతి పథంలో పడతి

—బొమ్మిరెడ్డి విజయలక్ష్మి

మోక్షిలేదు. అందుకేనేమో "మానవజాతి మనుగడకే ప్రాణముపోసింది మగువ" అన్న సత్యాన్ని ఒక సినీకవి తీయగా చెప్పాడు.

"కార్యేషు మంత్రి, కరణేషు దాసీ... ....." అని వేదాలలో లిఖింపబడిన శ్లోకము స్త్రీకి ఎక్కువటి నిర్వచనము. అలనాటి స్త్రీ సౌభాగ్యానికే పరిమితమయి యుండ ఆధునిక స్త్రీ దానిని అధిగమించి పోయిన దని నిక్కచ్చిగా చెప్పవచ్చును. ఈనాడు మహిళ గురించి ఆలోచిస్తే ఆమె ఎట్టి ప్రగతిలో నిలచిందో తెలియబడు పూర్వకాలములో రాణీ రుద్రమ, ఝాన్సీలక్ష్మీ, కవయిత్రి మొల్ల వంటి మహిళలను పేరుకొని స్త్రీజాతికి సకవలు వీరిని ఎంతో గర్వంగా చెప్పుకొనవచ్చును. అయినప్పటికిని వీరివాటిని మరికొంతమందివనితల జీవనస్థితులు కిట్టవు. అత్త మామలకు, ఆడుబిడ్డలకు మరియు తనచుట్టు ఆవరించుకొనిన్న వాతావరణమునకు అనుగుణముగా నడుచుకొనుటలోను, వండి, వడ్డించి పడుపులు పరియుటలోనే నశించిపోయాయి కాని రామాయణ, మహాభారత కాలములో స్త్రీ ప్రత్యేకముగా గౌరవింపబడినది. ఉదాహరణకి ఆమె వివాహ విషయము తీసుకుంటే—ఆమె పెరిగి యవ్వనవతి అయి ఆమెలో ఆలోచింపగలిగిన శక్తి, పక్షనము ఏర్పడిన తరువాత స్వయంవరము జాటించి అక్కడకచేరిన వేలాది రాజులలో ఆమె తన ఇష్టప్రకారముగా నమస్కరించి తోచిన రాజును పరిణయమాడెడిది. ఆ తర్వాత మధ్యకాలములో మొగలు సామ్రాజ్య అంతిమ సమయంలో మహాకవి వ్యక్తికి హిందూస్త్రీల మానమును అపహరించుట ప్రారంభింపగా అది హిందూస్త్రీలనికి గొడ్డలిపెట్టుగ భావించి బాల్య వివాహాలు, సతీ సహగమనాలు ప్రవేశపెట్టబడినాయి. కొంతకాలము తరువాత రాజారామమోహన రాయలు, వీరేశలింగము వంటులుగార్తబే మధ్యన ప్రవేశపెట్టబడిన బాల్యవివాహ, సతీసహగమనాలు నిషేధింపబడి స్త్రీ అభ్యుదయానికి అంకురార్పణ గావింపబడినది. స్త్రీ స్వేచ్ఛావాయువులు పీల్చు అవకాశము ఏర్పడినది. స్త్రీదాస్యశృంఖలాలనువిశృంఖలము చేసిన ఇట్టి జాతిరత్నాలకు ఏతీ అంజలి ఘటింపక మానదు.

మహిళ దాసినత్వము నుండి పసిబిడ్డ రాకెట్నుబట్టినుండి నేటివరకు సంపూర్ణక్రమక్రమముగా ఒక్కొక్క సోపానమును అధిరోహిస్తూ తనస్థానాని అధికము చేసుకుంటూ ప్రగతి మార్గంలో పయనిస్తూ అదర్శానికి అనవాయితీగా నిలచిపోయినది. విద్యారంగములో ప్రవేశించినది. వివిధవిభాగము నెత్తినది. పురుషులతో సమాన హక్కులు అనేసవాలనుపాడించి పురుషులకి ఒకమెట్టుపైగానే ఖుషాలుఅయినది. కదం త్రొక్కినది. ఉద్యోగములో ఉద్భవించినది. కలము పట్టినది. కవనీయముగా లిఖించినది. వెండితెర కెక్కించినది. పదోదాన్ని వంచినది. ఆత్మజ్యోతిని వెదకుకొన్నది. వ్యక్తిత్వాన్ని తెలుసుకొనినది. మూఢాచారములకు సవాలిడినట్టి స్త్రీ శస్త్రచికిత్సా పురోగమనానికే ఒక వారధిగా నిలచినది. రాజకీయాలలో పాచికలాడ నేర్చినది. శకుని మాయలకు విరుగుడును కనుగొన్నది. విజయలక్ష్మీ మూర్తీభవించి ఇందిరమ్మలా నిలచినది. క్రీడారంగములో దుమికింది. సాటివారిని క్రోడించినది. గానలహరిలో కోయిలను కాకిగా మార్చినది. క్లబ్బుని తెరవించింది. కెమెరాన్నే మార్చింది. పేకాటను నేర్చింది క్లబ్బులను పెంచినది. ఇవుడు స్త్రీ స్వేచ్ఛ కలదు.

Low Class, Middle Class, High Class అని వేరుకింపబడిన మానవుని అంతస్థుల వలెనే ఆధునిక మహిళలను ముఖ్యముగా ఈ క్రింది తరగతులుగా చెప్పుకొనవచ్చును.

1. అవివాహిత విద్యావతులు 2. అవివాహిత ఉద్యోగినులు, 3. సాధారణ, గృహిణులు. 4. వివాహిత గృహిణులు (విద్యావతులు) 5. వివాహిత ఉద్యోగినులు.

1. అవివాహిత విద్యావతులు:— ఆడపిల్ల పుట్టిన దాదిగా ఆమె వివాహ సమస్య తండ్రికొక పెద్ద సమస్య. వివాహము అయ్యే వరకు విద్యార్థినిగ అనే వెయిటింగ్ రూంలో పీరాట్లు కొట్టుకుంటూ, వాడుతూ గడిపేవారు వీరు. వీరి ప్రవర్తన తల్లి పిల్లలు ఆలోచన పెంపకాలే సమస్యమైనవి. ఇటు విద్యారంగములో, అటు ఇంటి పనులు ఎక్కువపెట్టడములో కూడ వనికిరాకుండా నిర్లిప్తంగా ప్రవర్తిస్తారు వీరు. పరపక్షిణ వీరి వివాహ సమస్యకు మొదటి కారణము. ఈ సమస్య అంతరించుటకు కేవలము మగవారి సహకారమే కాదు మహిళ మానసిక దౌర్బల్యమైతే అవసరము. పూర్వ కాలములో మహిళ ఆర్థిక దుర్బలత్వముచేత పరాన్నభుక్కులు మగవారిని ఆధారము చేసుకొని మనుగడ సాగించవలసి వచ్చినది. కాని నేడు అన్నిరంగాలలో మహిళ మగవారిని అధిగమించినపుడు పాత ఆలోచనలకు స్వస్తి పెందుకు పోయాలి? వాటిని సమాధి చేసి తనలో గల వ్యక్తిత్వాన్ని ఆత్మజ్యోతిని వెలుకొన్నప్పుడే తన వివాహ సమస్యను పరిష్కరించుకొనగలదు. తన తన సంప్రదాయాలను పట్టుకొని ప్రాకులాడే తల్లి దండ్రుల ఆలోచనలు తమ పదవు అయిపోయినప్పటికీ గోళ్ళు గిల్లుకుంటు ఇంట్లో కూర్చుని బాధ పడుచున్నారు.

2. అవివాహిత ఉద్యోగినులు:

రోజులు గడుస్తున్నకొలది మనుష్యులలో కూడ క్రాంతి సంబంధమయి ప్రారంభమయినది. నేడు విద్యావతి అయిన మహిళ ఉద్యోగములో చేరి తన చదువును సార్థకము చేసుకుంటు తల్లి దండ్రులకు బేదోను వారోడుగా ఉంటు తన వివాహ సమస్యలో కొంత జెడిపిన తగ్గిస్తోంది. ఇది స్త్రీ అభ్యుదయములో ఒక ప్రగతి ప్రవృత్తియే.

3. సాధారణ గృహిణులు:— వీరు మాధ్యమిక చదువులతో చదువుకు ఫుల్ స్టాప్ పెట్టినవారు. అసలు చదివనివారు. ఉపరిమ ప్రాయమంత చదువు తెలిసిన వారిని ఈ జాబితాలో చేర్చవచ్చును. వీరికిని పురాణ గృహిణులకు మధ్య గొప్ప వ్యత్యాసము కలదు. పురాణ గృహిణి ఉమ్మడి కుటుంబములో కార్యకర్తయి కనిపించు కాక బలవంతముగా ఇరుకున్నప్పటికీ ఉండి, ఈ గృహిణి ఉమ్మడి కుటుంబము అనే అరు గోడను దాటి తన ధాటాలకు ప్రతి రూపము సంతరించుకొనే

(మిగతా 4వ పేజీలో)

వాణిజ్య పంటలలో మనరాష్ట్రానికి అగ్రస్థానం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఆహారపంటలయిన వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, గోధుమ మున్నగు వాటి విషయంలో గణనీయమైన ప్రగతి సాధించింది. కొన్నిరకాల వాణిజ్యపంటల విషయంలో దేశంలో మన రాష్ట్రానిదే అగ్రతాంబూలం. ప్రతి, పొగాకు, నూనెగింజలు, చెరకు, గోగు, ఉన్నగులవాణిజ్య పంటలు ప్రధానంగా పేర్కొనదగినవి. వాణిజ్య పంటలలో ముఖ్యంగా ప్రతి పంట విషయంలో మనం ఎంతో అభివృద్ధి సాధించాము.

1974-75లో మన రాష్ట్రం అనంగా 1,15,000 టన్నుల ప్రతి ఉత్పత్తిచేసినది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింది విస్తృత ప్రాతిపదికపైన ప్రతి తోటలు సాగుకావడం ఇందుకు కారణం. తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ కర్నూలు, కడప కాలువ ప్రాంతాలలో సుమారు 27,000ఎకరాలలో నీటి పారుదల సహాయంతో పేటల రకం ప్రతి పండింపబడుతున్నది.

పర్చేసింగ్ పవర్ గా, నాటువుగాకులకుఆంధ్రప్రదేశ్ పేరు పొందింది. ఆధునికసేద్యం పద్ధతుల అవలంబించి పొగాకుపండించే ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తిని పెంచడానికి అనేక పథకాలు అమలు పరచబడినాయి. పొగాకు ఉత్పత్తిదారులకు గరిష్ఠ ఎక్కువ భూమిలో పండించడానికి కృషీధరలు గిట్టుబాటు అయ్యేందుకు గాను జరుగుతున్నది. 1975-76లో అమ్మదాల ఉత్పత్తి దారులు వ్యాపారులు సమ్మగా వారితో సమావేశాలు ఏర్పాటు చేయబడినాయి. ఈసమావేశాల ఫలితంగా పొగాకు ధరల విషయంలో అందరికీ తృప్తికర మైనధర నిర్ణయించడం జరిగింది.

రాష్ట్ర వాణిజ్య పంటల్లో ముఖ్యమైన వాటిల్లో చెరకు ఒకటి. అనంగా 6 లక్షల టన్నుల చెరకును ఉత్పత్తిచేయడానికి ప్రతిపాదనలు కొన్ని చేయబడినాయి. ఈ ప్రతిపాదనలు అమలు జరిగిన తరువాత రాష్ట్రంలో చెరకు ఉత్పత్తి 122 లక్షల టన్నులకు పెరుగుతుంది. శ్రీకాకుళం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల భూమిలో గోగు సాగు చేయడానికి ఒకకార్యక్రమం అమలుజరిగింది. విశాఖపట్నంలో 5,000 ఎకరాల ప్రాంతంలో ఇది సాగు అయింది.

రాష్ట్రం వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థలో నూనె గింజలకు ప్రధానమైనస్థానంఉంది. వేరుశనగ, ఆముదాలు,నువ్వులు,ప్రొద్దుతిరుగుడు పువ్వు, నూనెగింజలు మన రాష్ట్రంలో ప్రధానంగా పండింపబడుతున్నాయి. 6,000 హెక్టారుల భూమిలో అధిక దిగుబడినిచ్చే అటువా అనే ఆముదగింజలను ఆముదాలు పండించే జిల్లాలో సాగుచేయడానికి ఒక పథకం రూపొందింపబడింది. గత కొన్నేళ్ళుగా ఆముదం పంట రికార్డు స్థాయిని అందుకోగలదని ఆశింపబడుతున్నది. కర్నూలు, అనంతపురం, కడప, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లాలలో 2,500 హెక్టారులలో ప్రొద్దు తిరుగుడు పువ్వు నూనెగింజలు ఉత్పత్తి చేయడానికి ప్రతిపాదింపబడింది. గ్రామీణ ప్రాంతాలలో ఒకలక్ష ఎకరాలలో తీనిని పండించడానికి ప్రతిపాదన రూపొందించడం జరిగింది. ఎంపిక చేయబడిన జిల్లాల్లో అన్నిరకాల నూనె గింజల ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రత్యేకమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

పప్పులను మనరాష్ట్రం నుంచి ఎగుమతి చేయడానికి విశేష అవకాశాలు వున్నాయి. అరటి పంటల ఎగుమతికి, సంకర కొబ్బరి మొక్కల పంపిణీకి, కో-కో తోటల పెంపకానికి ఏజెన్సీ ప్రాంతాలలో పండ వృక్షాల పంటల తోటల అభివృద్ధికి ప్యాకేజీ కార్యక్రమం వంటి అనేక పథకాలు అమలు జరుపబడుతున్నాయి. వీటికి తోడుగా హైదరాబాదు, సికింద్రాబాదు, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కర్నూలు, పరకాలల్లో కూరగాయ పంటలను అధికం చేసేందుకు ఒక పథకం అమలుపరుచబడుతున్నది. పప్పు దాన్యాల ఉత్పత్తిని అధికం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూచించిన పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది.

ఇండియా ఆంతరంగిక విషయాల్లో చైనా జోక్యం

భారతదేశ వ్యవహారాలలో చైనా జోక్యం పెట్టుకుంటూనే వుందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లండన్‌కు చెందిన 'సండే టెలిగ్రాఫ్' 'పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "మా సరిహద్దులలోని కొంత మంది ప్రజలను చైనీయులు రెచ్చగొడుతున్నారు. సరిహద్దులదాటి చైనాలోప్రవేశించి గెరిల్లా శిక్షణపొంది తిరిగి భారతదేశానికి వచ్చినవారి దగ్గరనుండి చైనా ఆయుధాలను, సాహిత్యాన్ని పట్టుకోవడం జరిగింది" అన్నారు ప్రధాని. ఇలాంటి జోక్యం "భారతదేశానికి మాత్రమే పరిమితమై వుందని" శ్రీమతి గాంధీ అనుకోవడం లేదు.

భారత సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంటే అది దేశ శాంతియుత భావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, భారతరక్షణ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ మన దేశ 18వస్వాతంత్ర్యదినోత్సవసందర్భంగాకేరీయోలో హెచ్చరిస్తూ పేర్కొన్నారు. ప్రతి దేశమూ యితర దేశపు స్వాతంత్ర్యాన్ని బాగోగ్గ సమగ్రతనూ గౌరవించాలనీ, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం పెట్టుకోరాదనీ మలేసియా ప్రధాని అబ్దుల్‌రజాక్ కూడా యిటీవల నొక్కి చెప్పారు.

పనికిక్, హిందూమహాసముద్ర జలాలలో అమెరికా సైనిక నౌకలు తిష్ట వేసుకు కూర్చోవడం, నయావలసవాదం పేర్చుతున్న దురాక్రమణ పథకాలు ఆసియా రాజ్యాలను కలవరపరుస్తున్నాయి. అగ్నికి ఆజ్యం తోడైనట్లు అమెరికాకు తోడుగా పెకింగ్ పాలకులు కూడా, రాజ్యవిస్తరణ విధానాలను అనుసరిస్తున్నారు. ఆసియా రాజ్యాలు యీప్రమాదానికి వ్యతిరేకంగా కూడా తగు జాగ్రత్త వహించవలసి వస్తుంది.

దేశాల సరిహద్దులు అనుల్లంఘనీయమైనవే మా రాజ్యాన్ని ఒక పైపున అన్ని యూరోపియన్ దేశాలూ, అమెరికా, కెనడా దేశాలూ ఆమోదిస్తున్న సమయంలోనే మాపోయిట్టులు దురాక్రమణ వ్యతిరేక సూత్రాలను ఎదిరిస్తూ, రెండవ ప్రపంచయుద్ధ ఫలితాలను తిరుగదోడవలసిందిగా పత్రికి తెస్తున్నారు.

చైనీయులు బొంగరంగా యితర దేశాలలోకి ఆయుధాలను చేరవేయడం, యితర దేశాల వారికి గెరిల్లా శిక్షణ నివ్వడం వంటి చర్యలు ఆయాదేశాలపై తీవ్ర ప్రభావం కలిగిస్తున్నాయా లేవా అనేది అసలు సమస్యకాదేకాదు. అయితే యితర దేశాలలోని జాతీయ వ్యతిరేకశక్తులను ప్రోత్సహించడం వంటి చర్యలే వెనుక, విస్తరణ భావాలతో కూడిన పెకింగ్ పాలకుల విదేశాంగ విధానం వుందనే అంశం అతి ప్రమాదకరమైనది. ఈ విదేశాంగ విధానమే చైనా కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభ తర్వాత వట్టం కూడా అయింది.

గత కొలది సంవత్సరాల కాలంలోనూ 130,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగమూ, మంగోలియాలోని 1,500,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతమూ, 1,500,000 చదరపు కిలోమీటర్ల సోవియట్ భూభాగమూ, బర్మాలోని 70,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతమూ తమకు చెందినవనే వాదాన్ని పెకింగ్ పాలకులు లేవనెత్తారు. కేవలం అలాంటి బహిరంగ వాదనలతో వారు వూరుకోలేదు. ఏయిత్సాం ప్రజాస్వామ్య రిపబ్లిక్, దక్షిణ వియత్నాం, లావోస్, కాంబోడియా, బర్మా, థాయ్‌లాండ్, మలేసియా, సింగపూర్, దక్షిణచైనా, అండమాన్ సముద్రాలలోని అనేక దీవులు చైనాకు "చెందినట్లు"గా తమ అట్లాసులలోనూ భౌగోళిక పటాలలోనూ చూపప్రారంభించారు. నిజానికి యీ భూభాగాలను చాలా కాలంగా వియత్నామీయులు, మలేసియన్లు, ఇండోనీసియన్లు, ఫిలిపైన్ ప్రజలూ ఉపయోగించుకొంటున్నారు.

పెకింగ్ పాలకులు యీ విధంగాతమ దేశ పటంలో యెన్నెన్ని ప్రాంతాలనో "ఆక్రమిస్తూ"పోతున్నారు. మలేసియాకు చెందిన సెంగ్మా దీవిని "చైనా దక్షిణ సరిహద్దు ప్రాంతంగా" యిటీవల ముద్రించారు.

చైనీయులు తాత్పాలికంగా ఆక్రమించిన లేదా ఒకప్పుడు చైనా చక్రవర్తులకు సామంత రాజ్యాలుగావున్న అన్నిప్రాంతాలనూ చైనాకు తిరిగియిచ్చి వేయాలన్నది మావోయిస్టులఅభిప్రాయం. ఈసిద్ధాంతం ప్రకారం మొత్తం ఇండో చైనా ద్వీపకల్పమంతా చైనా చక్రవర్తి హ్యాబిత్ పాలనలో ఉండినందువల్ల ఆ ప్రాంతమంతా తమదేననే వాదన పెకింగు పాలకులు లేవనెత్తారు.

ప్రస్తుతం యిలాంటి వాదనలు అర్థరహితమైనవీ, అసమంజసమైనవీనూ, బాధ్యతగల యేదేశ నాయకుడూ యిలాంటి తెలివి తక్కువ వాదనలను లేవనెత్తడు.

మాను భావించిన భారత చైనా సరిహద్దు రేఖనే, ఆజల ద్వారా లేదరింపుల ద్వారా, భారతదేశంపై బలవంతంగా రుద్దాలని పెకింగ్ ప్రయత్నిస్తూంది. చైనా ప్రజా రిపబ్లిక్ ఆవిర్భవించినపుడు రెండు దేశాల మధ్య యిలాంటి సరిహద్దు వివాదాలు లేవు. రెండు దేశాల మధ్య సాయుధ సంఘర్షణలు జరిగిన అనంతరం చైనా 14,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించుకొని యింకా అక్కడ తిష్టవేసుకునే వుంది. భారత సిక్కింకు సిహరాజ్య ప్రతిపత్తిని కల్పించిన సమయాన చైనా సాగించిన భారత వ్యతిరేక ప్రచారోద్యమ సందర్భంలో మొత్తం హిమాలయా ప్రాంతమంతా చైనా భూభాగంగానూ, చైనా పార్శ్వ భూభాగకారం క్రిందగల ప్రాంతంగానూ ప్రకటించేంతవరకూ పెకింగ్ నాయకులు వెళ్ళారు.

తమరాజ్య విస్తరణ యత్నాలను బలవంతంగా యితరుల నెత్తిపై రుద్దేందుకు చైనా నాయకత్వం ప్రయత్నిస్తూ వుంది. చైనా సైన్యాలు ఏదేశం ప్రవేశం బర్మా సరిహద్దులను ఉల్లంఘించాయి.

ఈపరిస్థితులలో భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రకటన, ఆసియా ప్రజల ప్రయోజనాలకువిరుద్ధంగా పెకింగ్ పాలకులు సాగిస్తున్న పిచ్చిన్న కార్యకలాపాలను తెలిపే ఒకసూచనమాత్రమే.

తల నొప్పా?
డాక్టర్లు సిఫారసు చేసే బాధానివారక పదార్థాలను అనాసిన్ అధికంగా కలిగియున్నది.
అందుకే అనాసిన్ సత్వరం నివారిస్తుంది.

బలీయమైనది—అనాసిన్ ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టరు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను ఎక్కువగా కలిగియున్నది. అనాసిన్ బాధల నుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.
విశ్వసనీయమైనది—అనాసిన్ విశ్వసనీయమైన, డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. అందువల్లనే శ్రీ రాజన్ వలె లక్షలాది ప్రజలు అనాసిన్‌ను నమ్ముతారు.
నొప్పులు, జలుబులు ఫ్లూవలన నొప్పులు తలనొప్పి, పళ్ళనొప్పి, కండరాల నొప్పి మరియు వంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.
A7-2-75



32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగ వారికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజూ కమ్మని, రాస్బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-6 పిళ్ళలు ఇవ్వాలి. పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు పాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.
ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం బాగా ఉపయోగించుకుంటుందని శాస్త్రం చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.

పెరుగుచున్నపిల్లలకు కాల్షియం కాల్షియం తీసుకోని పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో బాగా ఎక్కువగా పదిగాలపు శక్తియ పరీక్షలో కనుపు చేసింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

చిత్రభూమి

శ్రీనివాసా ఏజెన్సీ "ప్రేమాయణం"

"బలిపీఠం" వర్ణచిత్రాన్ని అందించిన ముప్పలనేని శేషగిరిరావు శ్రీనివాసా ఏజెన్సీస్ పేరిట నిర్మిస్తున్న సంపూర్ణ హాస్య చిత్రం "ప్రేమాయణం".

పోలాప్రగడ సత్యనారాయణమూర్తి పరిశీలనైన "ప్రేమాయణం" కథకు సముద్రాల సంభాషణలను వ్రాశారు. రామ్ చౌదరి ఛాయను, కాదర్ కళను, టక్కు వస్త్రాలం కూర్చును, మహాదేవన్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

"జుల్లెమ్మ-జుల్లోడు"కు దర్శకత్వం వహించిన నాగాంజనేయులు దర్శకత్వం నిర్వహిస్తున్నారు. రాజబాబు, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, నారాయణరావు, రోజారమణి, గిరిజారాణి, హేమలతముఖ్యపాత్రధారులు. అనిల్ ప్రసాద్‌ద్వారా శ్రీ పిక్చర్స్‌పతాకం.

ఈవారం గ్రహబలం

(శివ పేజీ తరువాయి)

వారాలలోనే దివ్యహింటే ప్రయత్నం చేయడం మంచిది. ఈ సమయంలో మాత్రమే మీ కార్యక్రమాలు విజయవంతం కాగలుగుతాయి. మిగతా దినాలు నీరసంగా అనిపించక పోవచ్చు. ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నించడానికిది అనువైన సమయం కాదు. వృత్తి వ్యాపారాలలో కూడా ఏదో చిక్కులు ఎదురౌతూనేఉంటాయి కాని మీరు ఏదో విధంగా వాటిని సకాలంలో పరిష్కరించి వేయగల్గుతారు. రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థి వర్గాలవల్ల హానికలుగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి15 ఏప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

ఈ వారం పరిస్థితులు గడచిన వారం కన్న ఏ కొంతయినా మెరుగుగానే ఉంటాయని చెప్పవచ్చు. అయితే మీరు ప్రత్యేకించి సాధించగలిగేదేమీ లేకపోవచ్చు. మీ ప్రయత్నాలను విజయవంతంచేసుకొనడానికి మీరు నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. ఈ కారణంగా మీ ఆరోగ్యంలో లోపంకలిగేసూచనలున్నాయి కొన్ని సందర్భాలలో మీ కుటుంబసందర్భ వ్యక్తులలో భేదాభిప్రాయాలు ఏర్పడేసూచనలున్నాయి. అందువల్ల మీరీ విషయాల్లో తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థి వర్గాలుఎత్తుగడలపట్ల చాలా అప్రమత్తంగా మెలగవలసియుంటుంది.ఉద్యోగాలలో ఉన్నవారు తమపైఅధికారులవల్ల మాటరాకుండా తగుజాగ్రత్తలో మెలగాల్సి ఉంటుంది. ఆర్థికస్థితిసామాన్యమైనత్యాగాలు చేసి మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలా హెచ్చుగా ఉంటాయి. శుక్ర శని వారాలలో మాత్రం శుభవార్త లేవైనా అందవచ్చు.

చిత్రభూమి

భారతీయ నవసినిమా నిర్మాతల బాధ్యతపై శ్యామ్‌బెనెగల్

భారతీయ సినిమాను వాణిజ్య పోరాటి సంప్రదాయపద్ధతి అనేక బందిహస్తాల నుండి కాపాడటానికి నవ సినిమా నిర్మాతలు కృషిచేయాలని శ్యామ్‌బెనెగల్ జర్నలిస్టులతో వారంనాడు హైదరాబాద్‌లో సూచించారు.

"అంకుర్" చిత్రానికి దర్శకత్వం వహించి ప్రముఖవ్యాతి గడించిన శ్యామ్ బెనెగల్‌కు యల్. ఎన్. గుప్త స్మారక పర్యవాచకోపన్యాసంచేశారు. సన్మానసభకు ఉస్మానియా స్టూడెంట్స్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ ఎన్. పి. సేన్ అధ్యక్షత వహించారు. బెనెగల్‌కు సన్మానపత్రం సమర్పిస్తూ సేన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి ఎం. ఎ. పట్టభద్రుడైన శ్యామ్ కథా చిత్రాలు ప్రారంభించేముందు 600 అడ్వర్టైజ్‌మెంట్ చిత్రాలు, 26 డాక్యుమెంటరీలు నిర్మించారని అన్నారు.

పూనాలోని పిలిమ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కాబోతున్న ఎన్. పి. కె. మూర్తి "సినిమా సమాజం" అనే అంశంపై ప్రసంగ వ్యాసం చదివారు. చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిని నిర్దేశిస్తూ ఆయన సంఖ్యాత్మక మనదేశం చిత్ర నిర్మాణంలో అగ్రశ్రేణిలోఉన్నా గుణాత్మకంగా చూచినప్పుడు చాలా వెనుకబడి ఉన్నదని అన్నారు. సినిమాలు ప్రజలను విపరీతంగా ఆకర్షించడంతో ఇంత పోరు సాధనాలన్నీ వెనుకబడిపోయాయనిఆయన అన్నారు.

తర్వాత బెనెగల్ కొత్త చిత్రం "నిశాంత్"ను ప్రదర్శించారు.

శోభన్‌బాబు ద్విపాత్రాభినయం

విజయలక్ష్మి ఆర్ట్‌వారి పద్మ చిత్రంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. అతనికి జోడుగా మంజుల, జయసుధ. తోడుగా రాజబాబు, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, సాక్షి రంగారావు, సత్యేంద్ర కుమార్, శ్రీధర్, రోజారమణి, జేబీ శ్రీదేవి, అంజలీదేవి ఉన్నారు.

ఈచిత్రానికి మూడుపాటలను వరుసగా అక్టోబర్ 8, 10, 11 తేదీలలో సంగీత దర్శకులు కె. వి. మహాదేవన్ రికార్డు చేశారు. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, వాణీజయరాం ఒకపాటను, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల మరో రెండు పాటలను పాడారు. ఇందులో ఒక పాటను శోభన్, మంజులలోను, మరొక పాటను శోభన్, జయసుధలోను, మరొక పాటను శోభన్, జయసుధ, రోజారమణులలోను చిత్రీకరించారు.

కృష్ణ దర్శకత్వంవహిస్తున్న చిత్రానికి మాటలు సత్యానంద్ వ్రాశారు. ఛాయ: జి.కె. రాము. కూర్పు కె.నాగేశ్వరరావు, నృత్యం: హీరాలాల్ నిర్వహిస్తున్నారు. నిర్మాత టి. త్రివిక్రమరావు.

చిట్టెమ్మ - చిలకమ్మలో మురళీమోహన్, కె. విజయ

"చిట్టెమ్మ చిలకమ్మ"

యస్.వి. సుబ్బరాజు సమర్పించిన ఎన్.వి.యస్. ప్రొడక్షన్స్ చిట్టెమ్మ చిలకమ్మచిత్రాన్ని ఇంచుమించుపూర్తిగా సహజ పరిసరాలలో, కొంత గోదావరి తీరంలో ఎల్లెలో కొబ్బరి, అరటి, తోటలలో, పొలాలలో తీశారు. హీరో కర్షకుడు కనుక మధ్యలో ఉనాయిక ఉహోద్యోగంలో మోటారు సైకిలుపై దిరిదిరీఅంటూవంకర టింకరగా పోయినప్పుడు తప్ప చిత్రమంతా ఎంచి అందాలలో కనిపిస్తారు. ఇరు పాత్రలు కూడా అందే. అందుచేత హాస్యంకోసం పెట్టిన పితంతువుల ఇంట "వతిపెద్దుడు" కె.వి. చలం తప్ప పాత్రలు కూడా పరిసరాలలాగే సహజంగా ఉన్నాయి. కథ కూడా బొత్తిగా రట్టులో నిడికాదు కాని పోలవరపు బ్రహ్మానందరావు చిత్రీకరించిన తీరులో ఈ ప్రత్యేక కలేవీ కనబడవు కొన్ని ద్యోగాలను చిత్రీకరించారు.వాటినిపేరుస్తూ పోయారు.

అన్యోన్యంగాఉన్న నాయికా నాయకులను విడదీయడానికి చిలకమ్మ అనే చిలిపి పాత్రను ప్రవేశపెట్టారు. చేజింగ్‌సీను, తడిళ్ళాంగారంసీనుపెట్టి హీరోచేత తప్పు జేయించారు ఆక్కడనుండికథమామూలే. చిట్టెమ్మ తను ప్రేమించిన వ్యక్తికోసం తీవ్రమైన త్యాగం చేయబోవడం చివరకు ప్రాణాన్ని త్యాగం చేయడం చిలకమ్మకు ఠాగోపియంకలగడం వగైరా.

కథానాయకుని పాత్రనుమురళీమోహన్ చిట్టెమ్మ పాత్రను కె. విజయ, చిలకమ్మ పాత్రను సుసంధిని బాగానేనిర్వహించారు. మరో ముఖ్యపాత్రను రావుగోపాలరావు తన సహజశైలిలో నిర్వహించారు. గిరిబాబు విలన్‌పాత్ర మామూలే అప్పలాచార్య ఏసీపీ పిసుగుపుట్టిన సంభాషణలే మళ్ళీవ్రాశారు. సత్యం సంగీతంలో కూడా ప్రత్యేకతేమీ లేదు. కె.యస్. మణి ఫోటోగ్రఫీ బర్రాలేదు. అల్లూరి వెంకటబాబు నిర్మించినఈ చిత్రాన్ని సౌజన్యఫిలింస్ ద్వారా శ్రీనివాసఫిలింస్‌వారు విడుదల చేశారు.

గోలకొండ పిక్చర్స్ 'అక్కయ్య కాపురం'

గోలకొండ పిక్చర్స్ అనే స్థానిక చిత్ర నిర్మాణ సంస్థ వారు డిసెంబర్ నెలలో "అక్కయ్య కాపురం" అనే చిత్ర నిర్మాణాన్ని ప్రారంభింపబోతున్నారు. దీనికి కథ, మాటలు, పాటలు ఎ. వేణుగోపాల్ వ్రాశారు. ఎ. యస్. రావు దర్శకత్వం, పిల్లారావు సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. నరసంహారావు నిర్మించే ఈచిత్రంలో విజయనిర్మల, నాగభూషణం ఎం.వరంగారావు, జయసుధ, పద్మప్రియలతో పాటు ఎం. కృష్ణమంగం, డాక్టర్ మల్లిక్, విశ్వనాథ్, మహేందర్ మొదలగు కొత్త వారికి అవకాశం ఇస్తున్నారు.

* * *

'బ్రతుకే ఒక పండుగ' నెలాఖరున విడుదల

కిరణ్ ప్రొడక్షన్స్ "బ్రతుకే ఒక పండుగ" వర్ణచిత్రానికి దాదాపు 12 లక్షలు ఖర్చు అయిందని నిర్మాతలు వై. కిష్టయ్య, పి. హనుమంతరావు తెల్పుతున్నారు. మద్రాస్‌లోని పి. పి. యం. స్టూడియోలో భారీ సెట్టింగులుపేసి పై చిత్రాన్ని దర్శకుడు పి.సి. రెడ్డి చక్కగా చిత్రీకరించారని అంటున్నారు.

ఈ చిత్రంలో ఆనంద్, రాజేశ్, సత్యప్రియ, భవాని, డాక్టర్ సుబ్బారావు, నెల్లూరు సుబ్బారావు, సుధ మున్నగు నూతన తారాగణంతోపాటు అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, రమాప్రభ, కె.వి. చలం, చంద్రమోహన్, శ్రీధర్, నిర్మల, ఆనంద వెంకటరత్నం, లక్ష్మీకుమార్ రెడ్డి మున్నగు ప్రముఖ ఆర్టిస్టులు ఉన్నారు.

ఆత్రేయ పాటలు. కె.వి. మహాదేవన్ సంగీతం. సత్యానంద్ మాటలు. లక్ష్మణ్ గోరే ఛాయ. వెంకటరావు కళ. కె. గోపాలరావు కూర్పు నిర్వహిస్తున్నారు.

ఈచిత్రాన్ని ఈ నెలాఖరున విడుదల చేయ సంకల్పించారు.

ప్రగతి పథంలో పడతి

(శివ పేజీతరువాయి)

వాతావరణములో నివసించుచున్నది. ఈ గృహిణులు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రతి పనిని పొదుపు అదుపులో ఉంచుకొని నేర్చిన బాధ్యతాయుక్తులు.

4. వివాహిత గృహిణులు ఏకైక పక్షులు:— ఒక పద్ధతిగా ఆలోచిస్తే వీరికిని పై తరగతి గృహిణులకును అట్టే భేదము లేదు. వీరు విద్యావంతు లెనప్పటికిని ఉద్యోగము చేయలేనివారు. వీరిలో అధికముగా చదువుకొనినము అనే గర్వాన్ని ప్రతి కదలికలో చూపే వారు కొంతమంది యుండ, మరి కొంత మంది తాము చదివిన చదువును సార్థకము చేసుకోవాలి అనే కాంక్షతో రచయిత్రులుగా నడుస్తున్న చరిత్రలో గడుస్తున్న కాలాన్ని పరిశీలించి భవిష్యత్తుకు పునాదులు వేయువారు కొంత మంది కలరు. ఈనాడు ప్రఖ్యాతిగాంచిన కోడూరి, ముప్పాళ్ళవారిగా రచయిత్రులు మామూలు గృహిణులే. వీరు ఒకరకముగా పెళ్ళవారిన పడిన సంసారానికి బాధపడు లాంటివారు.

వివాహిత ఉద్యోగినులు:— స్త్రీప్రగతి మార్గంలో మొదటి మెట్టురాయి వివాహిత ఉద్యోగిని. నేడు వందకి పదిమందిగృహిణులు ఉద్యోగము చేయుచున్నవారే.ఒక్కసారి వీరి దినచర్యను పరిశీలించుచున్న సమస్యలనుచూస్తే మహిళ ఎంతఓర్పు, సహనము, శాంతిని మూర్తీభవించుకొన్నదో అర్థము కాగలదు.

ప్రొద్దున్నే పనిమనిషి రావడముతో ప్రారంభమవుతోందీమె. వంటవర్క్, వంట మధ్యాహ్నానికి టిఫిను రెయారుచేసి, తాను రెడీఅయి పిల్లలకు, భర్తకు కావలసిన సరంజామా సమకూర్చి బయలుదేరేవరకు రోమ్మపి లేదా అంతకుపైనే సమయము తప్పక అవుతోంది. ఇంకను కొరికుడు పరే బయల్దేరువాండ్లు అయినచో ఇంట్లో అన్నీ సమకూర్చి అందరికన్నా ముందర ఇంటినుండి బయలుదేరవలసి వస్తోంది. అటువిమ్మట ఉద్యోగ కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించి తిరిగి ఇంట్లోకు తిరిగివచ్చి ఇంటికి బయలుదేరేటప్పటికి ఉద్యోగము చేసేస్థలము. ఇంటికి దూరమైతే 8గంటలు అవుతోంది. ఇంటికెడితే అలసిపోయిన ప్రాణానికి ఆప్యాయతను నోచుకోని సంసారములాయె ఈ ఆధునిక న్యూక్లియస్ ఫామిలీలు. తిరిగి తనచేయి కాల్చుకొని ఆత్మారామునికి కాసిన్ని నీళ్ళు అర్పించి తిరిగి రాత్రికివంటపనిలో తయారుచేస్తోంది. ఆఫీసు నుండి వచ్చిన భర్తకు కావలసిన సదుపాయాలు సమకూర్చి అలసిపోవడం మెలగుతోంది. వారానికి ఒకదినము సెలవుకూడా ఆదివారము రోజైనా విశ్రాంతి తీసుకుంటుందేమో ఈ ఇల్లాలు అంటే అదిలేదు. టెలిఫోనులు, స్టోవర్ బిల్లు కిరోసిన్ ఇంటికివచ్చే పాడే అతుకులతో ఆరోజే ఇంట రోజుల కన్నా ఎక్కువగా ఉంటుంది. పనిఅయినదా ఇలా విశ్రాంతిలేక ఆధునిక మహిళ అవస్థలు చూస్తూంటే అలనాడు హాయిగా ఇంట పిల్లలతో అమ్మాయిలపెళ్ళిళ్ళు సీతా, ద్రౌపది పంటాలాప్పులక కంటిమూలాలను తింటూ అనుకీలము అయిపిల్లల సాహచర్యములో కాలము గడిపిన వారి జీవితములే మేలనిపిస్తోంది.

ఈ విధముగా ఆధునిక యుగములో పతిత సాధికముగా, ఆర్థికముగా, రాజకీయముగా అన్ని రంగాలలో తన చురుకును చూపుచు ప్రగతి మార్గంలో ఒక్కొక్క అడుగు వేస్తూ మెరుగుపడుతోంది.

20,000 సంవత్సరాలకి మనము ఏమి సాధించామో అనిప్రశ్నించుకొంటే రిక్షాలు రెవలూషన్ కాదు, సెంచరీ ప్రసంగ మహా సంగ్రామముకాదు" స్త్రీస్వేచ్ఛ"అనిఅంటాడు ఒక ఆంగ్లరచయిత పీటర్‌యూస్టేడ్.

నిజముగా స్త్రీ స్వేచ్ఛ పెరిగిందా ఈ కాలములో? ఒక్కనారి పెరికాలము నాటి స్త్రీకి ఏస్థాయి ఉండేదో తెలుసుకొంటే ఈ కాలము స్త్రీ స్వేచ్ఛ ఏమిటో తెలిసిపోదూ!

పేరుకాలము నుండి కూడ స్త్రీకి గౌరవ స్థానము కేటాయించబడినది. ఉదా:— గార్గేయి అనే స్త్రీ గొప్ప యోగినిగా గుర్తించబడినది. ఉపనిషత్తులో ఒక కథ:— ఒక ఋషికి ఇద్దరు పత్నులు. ఋషి గృహస్థాశ్రమము గడిపి వానప్రస్థాశ్రమమునకు వెళ్ళునప్పుడు తన ఇద్దరు పత్నులకుఆస్తినంతా చెరిసగము పంచివేసి తన దారిన వెళ్ళిపోబోతాడు. అప్పుడు అతని ఇద్దరు పత్నులలో ఒక ఎత్తైన గార్గేయి అతనిఅపిఇలా అడుగుతుందట: "మరు వాస్తవ ధనాన్ని మీ వద్దేయుంచుకొని,అవాస్తవ ధనాన్నిమాకు పంచియిచ్చి వెళ్ళుచున్నారు" అని. అంత ఆ ఋషి సరే అది ఎక్కువ ఉన్నచో చెబితే తప్పకుండఆలాగేపంచియిస్తానంటాడు.అంత ఆ ఎత్తై" మీ జ్ఞాన సంపద" అంటుంది.సరే అలాగే పంచియిస్తాను పుచ్చుకో అంటాడా ఋషి. ఆమె అడిగిన ప్రతి కుతూహలమైన ప్రశ్నకు జవాబు చెప్పుట కారంభించాడా ఋషి జవాబులన్నీ విన్న తర్వాత ఆమె సర్వసంపదలను త్యజించి అతని వెంబడి వెళ్ళటానికివిశ్చయించుకుంటుంది. అపై ఆమె గొప్ప యోగిని అయిపోతుంది.

ఈ రోజుల్లో పై, మధ్య, క్రింది తరగతులలోని మహిళలను విడివిడిగా తీసుకొంటే ధ్రువతారలా మెరసిపోతున్న స్త్రీ ప్రగతి ఎంత మంది పడతులకు దత్తమయినది. ఎంత మందికి ఏరకమైన స్థాయి పెరిగింది? అని ఆలోచిస్తే స్త్రీ నిందుకుండలా రాలిపోతున్న లాడవలయును.

అప్పుడూ ఇప్పుడు కనిపించు కన్నెర్రజూడలేని మహిళా పక్షము పొడుచుతుంది. క్రింది తరగతిలో పంటికి అందని పాళ్ళు లేబర్ క్లాస్. ఈ తరగతి గృహిణులు మగవారితో సమానంగా పనిచేసినప్పటికీ వారి కష్టములో కొంత ఉపశమనము ఏర్పడింది. పూర్వ కాలములో నుండి పిల్లలతోగాని లేనే ఉండి. వీరు గృహిణులు కాకా వీరి తెందుకు లేదా ప్రగతి చక్కటి ఒకటి. ఒకరు లో పిల్లాన్ని అమ్మకానికి మహిళ పతితరాలా మరి అమ్మ ఎలాగు నిలదొక్కుకుంటుంది లేదీ ప్రగతిలో?

ఆధునిక యుగములో ఎంత ప్రగతి పథంలో ఎయిర్ హోస్టెస్‌లకి ఆ ప్రగతి పిప్పిలోని కాంతులు కొన్ని మాత్రమూలలను స్పృశించుట లేదు.

అవ్యాయతను, ఆచరణను, అనురాగాన్ని, ఆదరణను, కరుణను, ప్రేమను అన్నిటినిమించి భారతీయ సంస్కారం, సంస్కారమంటకు స్త్రీ ప్రతికిదిలాంటిది. ఆమె ప్రతి కదలికలో, కట్టులో, బొట్టులో తన జాతి గౌరవము ఉట్టిపడుతోంది. ఇదివరకటి స్త్రీలో ఎంతవరకు సంతరించుకొని యున్నది.

ఉదాహరణకి నేటి హైకోర్టు వనితనే తీసుకొన్నచో- ఆమె హిందూ సంప్రదాయము ప్రకారము సింధూరములో రక్షణ కొరకు ఒక దర్శనము కోరుకుంటుంది. పాశ్చాత్య నాగరికతను గౌరవిస్తుంది. ఒక మహిళనుచూచి మరియొక మహిళ పోటీ లేకుండా కలిసికట్టుగా నేర్చారు. కట్టు, బొట్టులో అనేకైన భారతదేశ సంస్కృతినే దిగజారకుండా జాగ్రతపరుచు చేస్తున్నారు. ఇదేనా మహిళ ప్రగతి?

ఒక మధ్యతరగతి గృహిణిని తీసుకుంటే.ఆమె పెంచగతి మహిళగాయిని అనుకరించి ఇష్టపడి పర్ణ సంపాదనకు మించిన ఆశలు పెంచుకొని అన్నివేళలా ఒకవిధముగా ఆ తనిని బలవంతముగా తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారు.ఇదేనా మరి పతితి ప్రగతి?

నిజానికి మనజాతి సంప్రదాయములను సంస్కృతిని కాపాడుచున్నది ఎవరు? అని ప్రశ్నించుకొంటే కేవలము పల్లెమహిళలే వాటిని రక్షిస్తున్నారను జవాబుబొకగలదు ఎందుకనగా నగరి జీవితానికి అలవాటు పడిన ఆధునిక మహిళ వాటిని ఆదరించడము ఒక రకమైన చిన్నతనముగా భావిస్తోంది. ఎంతప్రగతిపథంలో పయనిస్తున్నా చివరకు అంతర్జాతీయ మహిళా సంవత్సరమునకూడా చేసుకుంటూ ఆకాశాన్ని అందుకుంటున్నప్పటికి ఇట్టిలోపాలను దిద్దుకొనుట ఎంతో అవశ్యకము. ఇవి చిన్న చిన్న లోపాలుగానే కనిపించినప్పటికి ఒక్కోసారి పెద్ద పరిణామాలకై దారితీయగలవు.

పతితిలోని ప్రగతిని ఒకరు చేరితి చూపుతుంద ప్రగతి ఏదంలో సాగిపోవాలో, అంటే ప్రతిదారస్త్రీ పాలలోని చెరును, అనవసరమయిన వాటినివిస్మరించి క్రొత్తలోని మంచిని గ్రహించేవిధముగా జ్ఞానము కలిగి పాత్రకొత్తదం మేలు కలయికమై స్థాయి పెరిగిందా? అని ఆలోచిస్తే స్త్రీ నిందుకుండలా రాలిపోతున్న లాడవలయును.

మఱ్ఱిచీడ

(శివ పేజీ తరువాయి)

ప్రయత్నం చేశారు. కాని ఊరుకుండడం లేదు. పెద్దగా రోదిస్తూంది.

అప్పిగాడు జైలుకు వెళ్ళిన మరునాడే మంచం పట్టాడు రావుడుతాత. ఇటు అప్పుడప్పుడు కరుపునొప్పి— అటు అల్లుడు జైలు కెళ్లడన్న దిగులు. ఇవి రెండు అతన్ని దహించి వేస్తున్నాయి. మనిషి పూర్తిగా నీరసించి పోయాడు. సిట్టెమ్మ కళ్లెత్తుకుంటూ కూర్చుంది.

"ఎందుకే పిచ్చిదానా ఎప్పుడూ నా దగ్గరిట్లా ఏడుస్తూ కూసాని నీ పొట్ట పాడు చేసుకుంటావు" అంటూ కూతురి తల నిమురుతూ అనాడు రావుడు తాత. ఆ మాటలకు ఆమెలోని రోదన మరీ పైకుబికి సాగింది.

"నేను మనలోన్నయినాను. ఎప్పుడు పోతనో ఏమో నువ్వు మాత్రం బాగుండాలి కోకు."

"నువ్వుపోతే నేను బతికేదెట్లయ్యా...! నువ్వు పోవద్దు.....!! పోవద్దు...!!!" అంటూ వెక్కి వెక్కి ఏడవ సాగింది సిట్టెమ్మ.

రావుడు తాత గుండె ద్రవించి పోసాగింది. నిజమే తానుపోతే ఇక సిట్టెమ్మకు దిక్కెవరు? "అప్పిగాడు త్వరలో నే వత్తాడు. వాడి మనసు మారుతుంది. తప్పక మారుతుంది. వాడి మనసెంతో మంచిది..." అంటూ కూతురుకు ధైర్యం చెప్పాడు రావుడుతాత.

రోజులు ఎంతో భారంగా గడిచిపోతున్నాయి.

రావుడు తాత కరుపు నొప్పి ఒకరోజు మరీ ఎక్కువైంది బాధను భరించలేక కుక్కిమంచంలో అటూ, ఇటూ దొర్లుతున్నాడు. నలుగురు ఎక్కడ గుడిసెలవాల్లు చేరారు. మందుచెట్టు ఆకు తెచ్చి, పసరు పిండి అతడి కడుపులో పోశారు. కాని లాభం లేకపోయింది. దేవుడు కరుణించలేకపోయాడు. రావుడు తాత ఈ లోకం విడిచి వెళ్ళిపోయాడు.

సిట్టెమ్మ గుండె పగిలి పోయింది. బోరున ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లిపోయింది

అక్కడున్న యాదకలోకమంతా కన్నీరు కార్చింది. రావుడు తాతను తీసుకెళ్లి స్మశానంలో దూస్తావితం చేశారు. అప్పుడు సిట్టెమ్మ తేరుకుంది పిచ్చిదానిలా అటూఇటూ వెర్రిచూపులు చూస్తూంది. ఆమె మనస్థితిమరం తప్పింది. పిచ్చి పిచ్చిగామాట్లాడుతుందిఅకతాయిగా ఎగురుతుంది. రావుడు తాత చచ్చిపోయాడని ఎవరైనా చెబితే వాళ్ళను కర్రతీసుకొని కొట్టడానికి ప్రయత్నం చేస్తూంది.

సిట్టెమ్మ పరిస్థితి చూచిన గంగులు ఆమె ను తనదానిగా చేసుకోవడానికి "ఏగే పిట్టి, నీ అయ్య చచ్చిపోయాడయ్యా, మొగుడు జేలుకుపోయె నన్ను పెళ్ళి చేసుకోరాదూ!" అన్నాడొకరోజు.

గంగులు నల్లని కండలు తిరిగి బుర్ర మీసాలతో బలిష్ఠంగా ఉంటాడు. సిట్టెమ్మను వలలో వేసుకొని ఆమె నెలాగైనా పెళ్ళిచేసుకోవాలనుకొన్నాడు కాని వాడి కోర్కె పరిపూర్ణమయేలేదు; రావుడు తాత. అయినా అందంగాఉండె సిట్టెమ్మ మదినే ఉన్నాయి వాడి రెండుకళ్ళు.

గంగులు అన్నమాటలకు చిన్నగా నవ్వి "నేస్కుంటాను నిన్నే పెళ్ళి నేస్కుంటాను"అంది సిట్టెమ్మ దానితో గంగులు పరవశించిపోయి. ఆమె దగ్గరికి చేరాడు సిట్టెమ్మ ఈడ్చి వాడిచెంపపై కొట్టింది కదేబ్బతో గంగులు తల తిప్పేసినట్టయింది ఆళ్ళు అగ్ని కణాలు అయ్యాయి"నూత్తామ నీ అంతుసూడండే నా పేరు గంగులు కాదు!"అంటూ మీసాల్ని పడిపెడుతూ ఆవేశంగా లేచిపోయాడు గంగులు.

"తూ"అంటూ ఊసి "నూత్తాడ ఉసూత్తాడు యెదవగాడిది"అంటూ ముక్కుపుటాలను ఉడికించింది సిట్టెమ్మ.

* * *

నిండుపున్నమి వెన్నెలలో యావకలోకమంతా మత్తుచెట్టు నీడలో నిద్రలోమునిగిపోయింది. సిట్టెమ్మకు చాలా రాత్రివరకు నిద్రపట్టలేదు తర్వాత ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు.

గంగులు వెల్లిగాలేచి పిల్లిలా సిట్టెమ్మ గుడిసెలోకి దూరాడు చిన్నగా వెలుగుతున్న బుడ్డిదీపాన్ని ఆర్పాడు సిట్టెమ్మ పడుకున్న మంచంపై కూర్చుని ఆమెపైకి వొంగాడు సారకంపు ఆమె నాసికరంధ్రాల్లోకి తొరబడే వరకి ఆమెకు వెలుకువ వచ్చింది.

"షి"అరవకూడదు సంపేత్తాను"అన్నాడు" గంగులు ఆమెపైకి పూర్తిగా వాలిపోయి. సిట్టెమ్మ వాడి బెదిరింపుకు జంకలేదు అరవాలనుకుంది. గంగులు చేయి నోటి కడ్డంగా ఉండడంవల్ల అరవలేకపోయింది వాడి నుండి దూరం కావడానికి గింజుకుంటుంది. కాని వాడి ఉక్కు హస్తాలమెను ఎటు కదలనివ్వడం లేదు.

శక్తి ఉన్నంత వరకూ తొక్కుతూ రికాను ముందుకు సాగిస్తున్నాడు అప్పిగాడు. పిండారలోపిన వెన్నెల—సన్నగా వీచేగాలి—వాతావరణం ఎంతో హాయిగా ఉంది.

అప్పిగాడి మనసంతా సిట్టెమ్మ చుట్టే తిరుగుతుంది. త్వరగా వెళ్ళి ఆమెను వాటేసుకోవాలనీ రావుడు తాతను క్షమాపణ అడగాలని వాడి మనసు ఆరాట పడుతుంది.

దూరంగా కనబడుతున్న మర్రిసీడ చేరువవుతుంది.

అప్పిగాడి మనసుఆనందంతో ఉప్పొంగుతోంది. పావుగంటలో నీడ చేరుకొని, రికాడిగి గుడిసెలోకి అడుగెట్టబోయాడు అప్పిగాడు నిశ్శబ్దపు లిపకాలంపాటు అలాగే నిలబడిపోయి అగ్గిపుల్ల వెలిగించాడు. సిట్టెమ్మగింజుకుంటూంది.గంగులు ఆకలిగొన్న పులిలా ఆమెపైకి పోతున్నాడు.

అప్పిగాడికి పరిస్థితి చూశాక కడుపంతా ఉడికిపోయింది. "గంగూ" అంటూ వాడిపైకి దూకాడు.

* * *

గంగులును చితకబాది, గుడిసెపైపుగా వచ్చి, తనకు ఎదురుగా వస్తున్న సిట్టెమ్మను గాఢంగా కౌగలించుకున్నాడు. అప్పిగాడు. నేను మారిపోయాను. నాకు బుద్ధివచ్చిందని అతని ప్రవర్తనే చెబుతూంది.

రావుడు తాత వాడికి ఎక్కడా కనుపించకపోయేసరికి "మాఁవేడని" అన్నాడు అప్పిగాడు. వాడి కళ్ళు మర్రిసీడంతా వెతుకుతున్నాయి.

"అయ్య ఇంక మఱ్ఱిసీడలో లేడుఁ" అని చెప్పాలనుకుంది సిట్టెమ్మ. కాని, ఆమె పెదవులు కదలాడలేదు.

కొద్ది నిముషాలపాటు ఏం మాట్లాడలేక పోయింది. ఆమె కళ్ళలోంచి నీరు టపటపా నేల రాలుతున్నాయి.

ఆ కళ్ళ నుండి బయటపడే నీటిని కన్నీళ్ళో ఆనందబాష్పాలో పోల్చుకోలేక పోయాడు అప్పిగాడు. సిట్టెమ్మ మొహం స్పష్టంగా కనబడని ఆ మఱ్ఱిసీడలో.

ది ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్

(రాష్ట్రప్రభుత్వ సంస్థ)

టెండరు ప్రకటన నెం. 25 / 75-76

ఈ క్రింది రెట్టింపువర్తిన పనులకు పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి మరియు అం. ప్ర. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్‌లో 10-7-1967వ తేదీ జి.ఓ.ఎంఎస్ నెం.1077లోని నూతన నిబంధనలప్రకారం రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన టెండర్లు చీఫ్ సివిల్ ఇంజనీరు,ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్)లిమిటెడ్, హైదరాబాదు.500040 వారు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారం వెల	డిపాజిట్ మొత్తం	కాంట్రాక్టు విలువ	కాంట్రాక్టు వ్యవధి	టెండరు డాక్యుమెంట్ అందే తేదీ	టెండరు డాక్యుమెంట్ తిరిగి అప్పగించే తేదీ	టెండరు నోటీసు ప్రచురించిన తేదీ	టెండరు నోటీసు ప్రచురించిన పత్రిక పేరు	టెండరు తెరిచే తేదీ
		రు.	రు.	రు పై						
1	2	3	4	5	6	7	8	9	10	11	12
				III వ తరగతి						
1.	మెదక్ మిల్క్ చిల్లింగ్ సెంటర్‌లో స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణము	75,000/-	1900/-	ఎల్ఎస్ మరియు పైగా 4 నెలలు	10.30	26.11.75	20.11.75 నుండి 27.11.75	1.11.75 నుండి మధ్యాహ్నం 3.00గంటలకు	1.11.75 రేపటి మధ్యాహ్నం 3.15గంటలకు	
				II వ తరగతి						
2.	మెదక్ మిల్క్‌చిల్లింగ్ సెంటరులో స్టోర్సుకు తవనము, ప్రధమ చికిత్స మరియు పని వారికి సౌకర్యములు ఏర్పాటు చేయుట	50,000/-	1250/-	ఎల్ఎస్ మరియు పైగా 4 నెలలు	10.30	26.11.75	20.11.75 నుండి 27.11.75	1.11.1975 మధ్యాహ్నం 3.00 గంటలకు	1.11.1975 రేపటి 3.30 గంటలకు	

1 టెండరు షెడ్యూలు ప్లానులు, స్పెసిఫికేషనులు వరకులునిబంధనల వగైరాలను స్వయంగా చీఫ్‌సివిల్ ఇంజనీరు, ఎ.పి.డి.డి కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, లాలాపేట, హైదరాబాదు-500040 వారినుండి వ్రాత పూర్వకమైన ఎరియ